www.sakshieducation.com

# సాంఘీక శాస్త్రం నమూనా ప్రశ్న పత్రం – II SET-III

## పేపర్ – I

## పార్ట్ ఎ & బి

**X class**

సమయం: **2:45** గం॥లు గరిష్ఠ మార్కులు: 40

**సాధారణ సూచనలు:**

(**I**) ఈ ప్రశ్నాపత్రంలో మూడు **(i, ii, & iii)** సెక్షన్‌లున్నాయి.

(**II**) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(**III**) సెక్షన్ –**iii** లో అంతర్గత వెసలుబాటు కలదు.

(**IV**) మీ కివ్వబడిన 2.45 ని॥ సమయంలో 15ని॥ సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కెటాయించబడింది.

### పార్ట్ – A (Max. Marks: 35)

విభాగం – **I** **7 × 1 = 7**

**సూచనలు:**

(**I**) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(**II**) ప్రతి ప్రశ్నకు 1 మార్కు

(**III**) సమాధానము 1 లేదా 2 వాక్యాలలో వ్రాయుము

1 అలీనోద్యమము ఎందుకు స్థాపించబడినది?

2. వియత్నమీయులకు పూర్తి ఫ్రెంచి విద్యను అందించడాన్ని ఫ్రెంచివారు ఎందుకు వ్యతిరేకించారు?

3. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు విడిపోయిందీ క్రింది పట్టికను పరిశీలించి 4 నుండి 7 ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

www.sakshieducation.com

www.sakshieducation.com

1980 లనుండి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు

| కాలము | సంకీరణ ప్రభుత్వ పేరు | అధికారంలో ఉన్న పార్టీలు | మద్దతు నిచ్చిన పార్టీలు |
|---|---|---|---|
| 1989–1990 | నేషనల్ ఫ్రంట్ | జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి, జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ | సిపిఎం, సిపిఐ బిజెపి |
| 1996 – 1998 | యునైటెడ్ ఫ్రంట్ | జెకెఎన్సి. టిడిపి టిఎంసి, సిపిఐ, ఎజిపి డిఎంకె, ఎంజిపి. | సి.సి.ఎం |
| 1998 – 2001 | నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ | జెడియు, ఎస్పిడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్సి, త్రణమూల్ కాంగ్రెస్, బిజూ జనతాదళ్, శివసేన | టి.డి.పి. |

1. నేషనల్ ఫ్రంట్ మరియు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు రెండింటిలో అధికారంలో ఉన్న పార్టీలు ఏవి?
2. అత్యధిక కాలము కొనసాగిన సంకీర్ణ ప్రభుత్వమేది?
3. ఏవేని రెండు ప్రాంతీయ పార్టీల పేర్లు వ్రాయుము
4. సంకీర్ణ ప్రభుత్వం అనగా నేమి?

విభాగం – **II** **6 × 2 = 12**

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 2 మార్కు

**(III)** సమాధానము 4 లేదా 5 వాక్యాలలో వ్రాయుము

8 ముస్లిం లీగు ప్రత్యక్ష కార్యచరణకు దిగటానికి ఎందుకు నిర్ణయం తీసుకుంది?

9. రెండు ప్రపంచ యుద్దాలకు గల రెండు కారణాలను వివరించుము.

10. తెలంగాణ రాష్ట్ర అవుట్‌లైన్ పటము గీయుము

11. వాతావరణ పరిరక్షణ పై ఒక కర పత్రాన్ని తయారు చేయుము.

12. మీ కుటుంబ సభ్యులొకరు భోపాల్ గ్యాస్ దుర్ఘటన బాధితులైనట్లైతే ఆ కంపెనీ, మరియు ప్రభుత్వాన్ని నీవు ఏమి డిమాండ్ చేస్తావు?

13. భారతదేశాన్ని సరళీకృత ఆర్థిక విధానం అవలంభించేలా చేసిన షరతులేవి?

www.sakshieducation.com

www.sakshieducation.com

## విభాగం – III $4 \times 4 = 16$

**సూచనలు:**

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 4 మార్కు

(III) సమాధానము 8 లేదా 10 వాక్యాలలో వ్రాయుము

(IV) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసలు బాటు కలదు. ఏదేని ఒక దానిని ఎన్నుకొని సమాధానము వ్రాయుము.

14. క్రింది పేరాగ్రాఫ్ చదివి మీ అభిప్రాయాన్ని వ్రాయండి?

ముఖ్యమైన నదులు ప్రవహిస్తూ, విస్తారమైన ఖనిజ సంపద, అటవీ భూములతో తెలంగాణ అభివృద్ధి చెందటానికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. అ కారణంగా తెలంగాణ వనరులను ఉపయోగించుకోటానికి అక్కడ పెట్టుబడులు పెట్టటానికి ఆంధ్రప్రాంతం నుంచి సంపన్నులు తీవ్ర ఆసక్తి కనబరచసాగారు. దాంతో ఆంధ్ర ప్రాంతం నుంచి 'విశాలాంధ్ర' అన్న కోరిక ముందుకు వచ్చింది.

లేదా

ప్రాథమిక విద్యకి, ప్రజారోగ్యానికి తక్కువ ప్రాధాన్యతను ఇవ్వటం పెద్ద లోపమని నిస్సందేహంగా పేర్కొనవచ్చు. ఇది భారతదేశాన్ని చాలాకాలం పాటు పీడిస్తూ ఉంటుంది. అదే సమయంలో నూతన శకాన్ని ఆరంభించిన చైనా, కొరియాలు భారతదేశంతో పోలిస్తే ఈ రెండు అంశాల్లో ఎంతో ప్రగతిని సాధించాయి.

15. క్రింది ఇవ్వబడిన ప్రాంతాలను ప్రపంచ పటంలో గుర్తించుము గుర్తించుము

ఎ. 1. నేపాల్ 2. శ్రీలంక

3. అమెరికా సంయుక్త రాష్ట్రాలు 4. మధ్యధరా సముద్రం

(లేదా)

బి. 1. జర్మనీ 2. UNESCO ప్రధాన కార్యాలయం గల నీగరం

3. పోలాండ్ 4. ఆస్ట్రియా

16. ఎ. ఒక ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల మనోభావాలు గౌరవించేదుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టాలి?


(లేదా)

బి. (గ్లోబలైజేషన్) ప్రపంచీకరణ లేదా నయా ఉదారవాదం ఎటువంటి సదుపాయాలు లేని, పేద ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తుంది.

www.sakshieducation.com

www.sakshieducation.com

17. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి దేశాల సైనిక ఖర్చును పోలుస్తూ ఒక పేరాగ్రాఫ్‌ను వ్రాయుము.




లేదా

సైనిక ఖర్చు మిలియన్ డాలర్లలో

| సంవత్సరం | జపాన్ | జర్మనీ | బ్రిటన్ | USA |
|---|---|---|---|---|
| 1933 | 183 | 452 | 333 | 570 |
| 1934 | 292 | 709 | 540 | 803 |
| 1935 | 300 | 1607 | 646 | 806 |
| 1936 | 313 | 2332 | 892 | 932 |
| 1937 | 940 | 3298 | 1245 | 1032 |
| 1938 | 1740 | 7415 | 1863 | 1131 |

## పార్ట్ - B

సమయం: 30 ని మార్కులు: 05

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

**(III)** ప్రతి ప్రశ్నకు నాలు **(A, B, C & D)** సమాధానాలు ఇవ్వబడినాయి సరియైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో వ్రాయుము

1. బంగ్లాదేశ్ ఈ క్రింది దేశము నుండి విముక్తి పొందినది ( )

1. భారతదేశం 2. పాకిస్తాన్ 3. బ్రిటన్ 4. అమెరికా

2. ప్రచ్ఛన్న యుద్ధం లక్షణం కానిది ( )

1. USA & USSR మధ్య ఘర్షణ పూరిత వాతావరణం

www.sakshieducation.com

2. ప్రచారం ద్వారా యుద్ధం

3. నేరుగా యుద్ధం చేయక పోవడం

4. సంప్రదాయ యుద్ధం

3. పంచశీల విధానం పై సంతకం చేసిన వారు ( )

1. భారతదేశం చైనా 2. భారతదేశం – పాకిస్తాన్

3. చైనా – పాకిస్తాన్ 4. భారతదేశం – శ్రీలంక

4. నెహ్రూ దృష్టిలో ప్రణాళిక ( )

1. మంచి సంక్షేమ కార్యక్రమము 2. మంచి ఆర్థిక విధానం

3. మంచి రాజకీయం 4. మంచి ఆర్థిక మరియు రాజకీయము.

5. భారత రాజ్యాంగమును రూపొందించి ఆమోదించినది ( )

1. రాజ్యాంగసభ 2. బ్రిటీష్ ప్రభుత్వం

3. మహాత్మా గాంధీ మరియు బి.ఆర్ అంబేద్కర్ 4. జవహార్‌లాల్ నెహ్రూ

6. పశ్చిమ బెంగాల్‌లో 'ఆపరేషన్ బర్గా' యొక్క ఫలితం ( )

1. వ్యవసాయోత్పత్తి క్షీణించింది. 2. వ్యవసాయోత్పత్తి పెరిగింది.

3. వెట్టి చాకిరి నిర్మూలించబడింది. 4. భూస్వాములు కౌలుదార్లను తొలగించారు

7. తెలంగాణ ఉద్యమానికి ప్రతిస్పందనగా 1972 లో సీమాంధ్రలో ప్రారంభమయిన ఉద్యమము ( )

1. విశాలాంధ్ర ఉద్యమము 2. జై సీమాంధ్ర ఉద్యమము

3. జై రాయలసీమ ఉద్యమము 4. జై ఆంధ్ర ఉద్యమము

8. అసోం ఉద్యమము యొక్క ప్రధాన డిమాండ్ ( )

1. ఉద్యోగాలలో స్థానికులకు అధిక ప్రాధాన్యత

2. హిందీ భాషను ఒప్పుకోకపోవడం

3. విద్యలో స్థానికులకు అధిక ప్రాధాన్యత

4. రాజకీయాలలో ప్రాధాన్యత

9. 'గెస్టోపో' అనగా ( )

1. ఇటలీలో రహస్య పోలీసు దళం 2. జర్మనీలో రహస్య పోలీసు దళం

3. USA లో రహస్య పోలీసు దళం 4. USSR లో రహస్య పోలీసు దళం

10. ఆర్థిక మాంద్యము ప్రభావాణి గురికాని దేశం ( )

1. అమెరికా 2. USSR 3. చైనా 4. జపాన్

www.sakshieducation.com